## సీపీఐ బలోపేతానికి కష్టపడాలి

పెద్దపల్లి టౌన్, జూన్ 7: సీపీఐ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కష్టపడి పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని ఎస్ఎస్ గార్డెన్‌లో పెద్దపల్లి పట్టణ, మండల సీపీఐ 10వ మహాసభ సందర్భంగా పార్టీ జెండాను జిల్లా కార్యదర్శి సదానందం ఎగురవేశారు. అనంతరం మహాసభలో ప్రజా సమస్యపై చర్చించారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. జూన్ 28న జిల్లా కేంద్రంలో సీపీఐ జిల్లా మహాసభ ఉంటుందని వివరించారు. అనంతరం పెద్దపల్లి పట్టణ కార్యదర్శిగా చల్లపల్లి నవీన్, సహాయ కార్యదర్శిగా మాచర్ల అంజి, పెద్దపల్లి మండల కార్యదర్శిగా పూసాల రమేశ్, సహాయ కార్యదర్శిగా మానస్‌కుమార్‌తో పాటు మరో 11 మందిని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నాయకులు జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సీనియర్ నాయకులు గౌతం గోవర్ధన్, సిపిఐ ప్రజా సంఘాల నాయకులు కడారి సునిల్, పెర్క సతీశ్, బాలసాని లెనిన్, మార్కపురి సూర్య, ఉదయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## 'అవి అన్నీ బూటకపు ఎన్‌కౌంటర్లే'

గోదావరిఖని/కోల్‌సిటీ, జూన్ 7: చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో మావోయిస్టులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చకుండా అడవిలోకి తీసుకవెళ్లి బూట కపు ఎన్‌కౌంటర్లు చేస్తున్నారని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు జీవీ చలపతి రావు అన్నారు. ఈమేరకు శనివారం గోదావరిఖనికి వచ్చిన సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. బూటకపు ఎన్‌కౌంటర్లను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మూడు రోజుల కిందట చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జాతీయ పార్కు వద్ద అరెస్టు చేసిన కేంద్ర కమిటీ సభ్యులు సుధాకర్‌ను చిత్రహింసలు పెట్టి దారుణంగా ఎన్‌కౌంటర్ చేశారనీ, అతని సహచరుడు భాస్కర్‌ను కూడా కాల్చి చంపారని ఆరోపించారు. ఇంకా పోలీసుల అదుపులో ఉన్న మావోయిస్టులను ఎన్‌కౌంటర్ల పేరుతో మట్టుబెట్టే అవకాశం కోసం చూస్తున్నారనీ, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపకుండా ఏకపక్షంగా నిరాయుధులుగా ఉన్న వారిపై హత్యాకాండ కొనసా గించడాన్ని ప్రజలంతా ఖండించాలని కోరారు. కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకొని తమ ఆధీనంలో ఉన్న మావోయిస్టులను కోర్టుకు హాజరుపర్చాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాలను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి అక్కడి ఖనిజ సంపదను తరలించడానికి ఇలాంటి హత్యాకాండకు పాల్పడుతుందని ఆరోపించారు. సమావేశంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, న్యూడెమోక్రసీ నాయకులు ఇ.నరేష్, ఏ.వెంకన్న, సీహెచ్ శంకర్, అశోక్, బుచ్చక్క తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను బడిలో చేర్పించాలి



వెన్నంపల్లి లో విద్యార్థులకు అడ్మిషన్ ఇస్తున్న హెచ్ఎం దయాల్

కాల్వశ్రీరాంపూర్, జూన్7: పిల్లలను సర్కారు బడిలో చేర్పించాలని కోరుతూ ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరారు. మన ఊరు–మన బడి కార్యక్రమంలో బాగంగా మండలంలోని వెన్నంపల్లి, ఇద్లాపూర్, మల్యాల మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు శనివారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలిశారు. వెన్నంపల్లి లో 6వతరగతిలో ఇద్దరు విద్యార్థులకు నూతనంగా అడ్మిషన్ ఇచ్చినట్లు హెచ్ఎం దయాల్ తెలిపారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిఫాల్ పోచయ్య, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కటికెనపల్లిలో వైద్య శిబిరం

ధర్మారం,జూన్ 7:కరీంనగర్ మెడికవర్ దవాఖాన ఆధ్వర్యంలో కటికెనపల్లిలోని ముదిరాజ్ కాలనీలో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 120 మందికి వైద్యులు ఆరోగ్య పరీక్షలు చేశారు. శిబిరంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రెండ్ల కోటయ్య, ఉపాధ్యక్షులు సిరవేణి తిరుమల రాజేశం, సంఘం డైరెక్టర్లు,తాజా మాజీ ఉప సర్పంచ్ రామడుగు గంగా రెడ్డి గ్రామ ప్రజలు,మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, దాసరి శ్రీకాంత్, బోనగిరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి పంటల సాగుపై అవగాహన

అంతర్గాం, జూన్ 7: ప్రకృతి పంటల సాగు విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని టీటీఎస్, అంతర్గాం, ముర్మూరు, ఎల్లంపల్లి గ్రామాలలో శాస్త్రవేత్తలు హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. బీ.జీ–3 విత్తనాలు నాటవద్దనీ, గ్లైపోసెట్ కలుపు మందు వాడవద్దన్నారు. వీటిని వాడటం మూలంగా రైతులకు, పశువులకు క్యాన్సర్ వ్యాధులు వస్తాయని భూములు పాడవుతాయని తెలిపారు. రైతులు వానాకాలం పంట జూన్ నుంచి అక్టోబర్ వరకు పూర్తి చేయాలని, యూరియా వాడకం తగ్గించాలని నానో యూరియా వాడాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డా.రీదుపూర్ణ బెనర్జీ, డా.బివిడి శ్రీనివాసరావు, డా.ఎస్ఎస్ పా, డా.వెంకన్న, డా.కిరణ్, నరేశ్, మండల వ్యవసాయ అధికారి సతీశ్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్జీ-3 జీఎంకు సమ్మె నోటీసు అందజేత



జీఎంకు సమ్మె నోటీసు అందజేస్తున్న సులభ్ కార్మికులు

రామగిరి, జూన్ 7: ఆర్జీ–3 ఏరియా జీఎం నాగేశ్వరరావుకు కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు. ఈనెల 15వ తేదీ నుంచి సులభ్ కాంట్రాక్ట్ కార్మికులు సమ్మెలోకి వెళ్తున్నందున శనివారం జీఎంను కలిసి సమ్మె నోటీసును అందజేశారు. సింగరేణి సులభ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న మాట్లాడుతూ సులభ్ కార్మికులకు బోనస్, వైద్యం, బీమా, 26 రోజుల పని విధానం, కాంప్లెక్స్‌ల మరమ్మతు తదితర హక్కుల సాధనకై ఈ సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రాధా, విజయ, కనకలక్ష్మి, సరోజన పాల్గొన్నారు..

## యువకుడి ఆత్మహత్య

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 7: గోదావరిఖని అడ్డగుంటపల్లికి చెందిన దుర్శేటి కుమార్(34) అనే వ్యక్తి ఒంటరితనంతో జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకున్నాడు. గోదావరిఖని వన్‌టౌన్ ఎస్ఐ రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు కుమార్ తల్లిదండ్రులు చాలకాలం క్రితమే మృతిచెందారు. తన ఇంటి అద్దె డబ్బులతో జీవనం సాగుస్తూ వస్తున్న కుమార్ ఒంటరితనంతో బాధపడుతూ మద్యానికి బానిసయ్యాడు. దీంతో ఇంట్లో చీరతో ఊరేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఇంట్లో నుంచి దుర్వాసన రావడంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. మూడు రోజుల క్రితమే ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతుని సోదరి లావణ్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసునమోదు చేసుకోని దర్యాప్తు చేపట్టారు.

# ఫోర్‌లేన్ కలేనా..?

- ధర్మారంలో రోడ్డు విస్తరణకు బీఆర్ఎస్ హయాంలో రూ.14.50 కోట్లు మంజూరు
- నిధులు ఉన్నాయా..? రద్దయ్యాయా?
- టెండర్ పూర్తయినా... అగ్రిమెంట్‌లో జాప్యం
- అగ్రిమెంట్ కాలేదంటున్న ఆర్అండ్‌బీ అధికారులు



ధర్మారం మండల కేంద్రంలోని కరీంనగర్ - రాయపట్నం రహదారి ఇదే

ధర్మారం,జూన్7: ధర్మారం మండల కేంద్రంలో ఆర్అండ్‌బీ రోడ్డు నాలుగు వరసల విస్తరణ కలగానే మారనుందా అని స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రాన్ని సుందరీకరణ చేసి రోడ్డు విస్తరించాలనే సంకల్పంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్లాది రూపాయల నిధులను మంజూరు చేసింది. పనులను చేపట్టడానికి టెండర్ ప్రక్రియను పూర్తి చేసింది. కానీ అగ్రిమెంట్ దశలో నిలిచిపోవడంతో పనులు చేపట్టడానికి బ్రేక్ పడింది.

ధర్మారం మండల కేంద్రాన్ని సుందరీకరణ చేయాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి పెద్దపల్లి వెళ్లే మార్గంలో ఎస్సారెస్పీ కాల్వ వరకు 2020–22లో రోడ్డు విస్తరణ చేయించారు. మండల కేంద్రంలో కరీంనగర్–రాయపట్నం రహదారి ప్రస్తుతం రెండు వరుసలు ఉండగా , దానిని నాలుగు వరుసలుగా విస్తరించాలని కొప్పుల ఈశ్వర్ సంకల్పించారు. ఆర్అండ్‌బీ ఇంజినీరింగ్ అధికారులతో అంచనాలు తయారు చేయించారు. రోడ్డు విస్తరణతో పాటు మధ్యలో డివైడర్, ఫుట్‌పాత్, సెంట్రల్ లైటింగ్ సిస్టం, రోడ్డుకు రెండు పక్కల కొత్త డ్రెయిన్ నిర్మాణం చేయాలని నిర్ణయించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. దీంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.14.50 కోటట్ల మంజూరు చేయించారు. 4అక్టోబర్2023న రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆర్ అండ్ బీ శాఖ టెండర్ ప్రక్రియను నిర్వహించింది. ఆ సమయంలో అసెంబీ ఎన్నికలు రావడం, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగా ఏడాదిన్నర అవుతున్నా రోడ్డు విస్తరణ అగ్రిమెంటు ప్రక్రియ ముందుకు సాగడం లేదు. అసలు ఈ రోడ్డు విస్తరణ పనులకు కేటాయించిన నిధులు ఉన్నాయా, లేక రద్దయ్యాయా అని స్థానికులు అనుమాన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఆర్అండ్ బీ ఇంజనీరింగ్ అధికారులను వివరణ కోరగా ఈ రోడ్డు విస్తరణకు టెండర్ ప్రక్రియ పూర్తయిందన్నారు. అయితే అగ్రిమెంట్ కాలేదని స్పష్టం చేశారు. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను 'నమస్తే తెలంగాణ' వివరణ కోరగా నాలుగు వరసల రహదారి విస్తరణ టెండర్ ప్రక్రియ ఏ స్థాయిలో నిలిచిపోయిందనే విషయాన్ని సంబంధిత ఆర్ అండ్ బి శాఖ అధికారులను ఆదేశించి తదుపరి చర్యలు చేపడతామని తెలిపారు. మళ్లీ ప్రత్యేకంగా అంచనాలు తయారు చేయించి పెరిగిన రేట్ల ప్రకారం రీటెండర్ కాల్ చేయించి అగ్రిమెంటు ప్రక్రియను కూడా చేపట్టి రోడ్డు విస్తరణ పనులకు మార్గం సుగమం చేయడానికి తన వంతు కృషి చేస్తానని వివరించారు.

## దవాఖానాను సందర్శించిన కాయకల్ప బృందం



వివరాలు నమోదు చేసుకుంటున్న కాయకల్ప బృందం

సుల్తానాబాద్, జూన్ 7 :మెరుగైన వైద్య సేవలు అందించే దవాఖానాలకు కేంద్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాలు ఇస్తూ తోడ్పాటునందిస్తుందని కాయకల్ప బృందం డాక్టర్ సతీష్‌బాబు, స్టాఫ్ నర్స్ ఆఫీసర్ సూపరింటెండెంట్ స్టీల్‌జాలు అన్నారు. కాయకల్ప పర్యవేక్షణలో స్వచ్ఛ భారత్ ఆసుపత్రులు, స్వచ్ఛ అవార్డుల కింద నగదు ఇస్తూ ప్రోత్సహిస్తుండడంతో సుల్తానాబాద్ దవాఖానను రాష్ట్ర కాయకల్ప బృందం శనివారం సందర్శించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బయోమెట్రిక్ వ్యర్థాల నిర్వహణ, అంటు రోగాలు ప్రబలకుండా తీసుకుంటున్న చర్యలపై సంతృప్తి కరంగా ఉందన్నారు. రోగుల పట్ల సిబ్బంది వ్యవహరిస్తున్న తీరు భాగుందన్నారు. అనంతరం దావాఖానాను పరిసరాలను పరిశీలించారు. మొదటి బహుమతిగా రూ. 15 లక్షలు, రెండో బహుమతిగా రూ. 10 లక్షలు, మూడో బహుమతిగా రూ. 1.25 వేలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రమాదేవి, ఆర్.ఎం.ఓ డాక్టర్లు మహేందర్, విశాల్, అనిల్, సతీష్, రాజు, ఫర్హాద్, సునీత సిబ్బంది తదితరులున్నారు.

## మెడికల్ కళాశాలకు పార్థీవ దేహం అందజేత

సుల్తానాబాద్, జూన్ 7 : పట్టణంలోని పెగడ లక్ష్మీనారాయణ (70) ఒంటరిగా జీవిస్తున్నాడు. అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందగా, ఆయన ఆశయం మేరకు కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతిమ మెడికల్ కళాశాలకు లక్ష్మీనారాయణ శరీరాన్ని దానం చేశారు. మరణించిన తర్వాత తన శరీరం వైద్య విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అందించాలని కోరికతో ఆయన కుటుంబ సభ్యులు అందించడం సంతోషకరమని ప్రతిమ మెడికల్ కళాశాల అనాటమీ హెడ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషన్‌రెడ్డి అన్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పెగడ రాజమౌళి, రమేష్, అయిలయ్య, పరుశరాములు, చందు, శ్రీనివాస్, అంజనేయులు, కిషన్ సూర్యం, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లికి సాయం

జూలపల్లి, జూన్ 7 : జూలపల్లిలో నిరుపేద యువతి పెండ్లి ఖర్చులు తమవంతు తీర్చుకోడానికి 'నేనున్నా' స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ముందుకు వచ్చారు. పెండ్లి కూతురు అందె ఉమారాణి వివాహానికి సంస్థ తరపున శనివారం రూ. 5 వేలు అందజేసి ఆశీర్వదించారు. సంస్థ వ్యవస్థాపకుడు రఘువీర్‌సింగ్‌కు ఉమారాణితోపాటు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పొలవేని సతీశ్, అంకూస్, మెండె మల్లేశం ఉన్నారు.



వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్న డీసీ వెంకటస్వామి.

## ట్రేడ్ లైసెన్సులపై అవగాహన ర్యాలీ

కోల్‌సిటీ, జూన్ 7: డీ అండ్ ఓ ట్రేడ్ లైసెన్సు ఫీజులపై రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషన ర్ నాయిని వెంకటస్వామి అవగాహన కల్పించారు. ఈ మేరకు గోదావరిఖని మార్కండేయ కాలనీలో శనివారం కార్పొరేషన్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నగర పాలక సంస్థ ఆదాయం పెరిగేందుకు వ్యాపార సంస్థలు నిర్వహిస్తున్న భవనాలను రెసిడెన్షియల్ కేటగిరి నుంచి కమర్షియల్ కేటగిరికి మార్చడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అలాగే లైసెన్సు ఉన్న షాపుల కొలతలను పరీక్షించి సరిగా నమోదు అయ్యాయో లేదోనని నిర్ధారించుకుంటున్నామన్నారు. ట్రేడ్ లైసెన్సు ఆన్‌లైన్‌లో పొందే విధానంపై వ్యాపారులకు అవగాహన కల్పించారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఏలాంటి సందేశాలు వచ్చినా, ఫోన్ కాల్స్ వచ్చినా తక్షణమే స్పందించకుండా తగు విచారణ చేసుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించి నిర్ధారించుకోవాలన్నారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఆర్ఐ శంకర్ రావు, ట్రేడ్ లైసెన్సు ఇన్‌ఛార్జి సంపత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నాగభూషణం, కుమారస్వామి, జూనియర్ అసిస్టెంట్ చంద్రారెడ్డి, శంకర్ స్వామి, వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ఉద్యోగులకు జూట్ బ్యాగులు పంపిణీ

గోదావరిఖని, జూన్ 7: సింగరేణి ఆర్జీ–1 జీఎం కార్యాలయంలో శనివారం ప్రపంచ పర్యావరణ దినత్సోవ వేడుకల సందర్భంగా జీఎం కార్యాలయ ఉద్యోగులకు జనపనార సంచులైన జూట్ బ్యాగ్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆర్జీ–1 జీఎం లలిత్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఉద్యోగులకు పర్యావరణ రహిత ఈ జూట్ బ్యాగులను అందజేశారు. పర్యావరణ పరిరణక్షణ కోసం ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ బ్యాగ్‌లను నిషేధించి, జనవనారా సంచులను వినియోగించుకోవాలని జీఎం తెలిపారు. ఇక్కడ ఆర్జీ–1 ఎస్ఓటు జీఎం గోపాల్‌సింగ్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, సీఎంఓఏఐ ప్రతినిధి శ్రావణ్‌కుమార్, ఏఐటీయూసీ ప్రతినిధి రాజు, పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, అధికారులు వెంకటేశ్వర్‌రావు, కర్ణ, ధనలక్ష్మీబాయి, లక్ష్మీరాజం, బీమా, సీనియర్ పీఓ హన్మంతరావు ఉన్నారు.

## ఐసీహెచ్ సేవలు ప్రశంసనీయం

జ్యోతినగర్, జూన్ 7: రామగుండం ఎన్టీపీసీ, తెలంగాణ ప్రాజెక్టులోని ఐసీహెచ్ సేవలు ప్రశంసనీయమని ఎన్టీపీసీ ఏజీఎం హెచ్ఆర్ బిజోయ్‌కుమార్ సిక్దర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రపంచ ఆహార భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం టౌన్‌షిప్‌లోని వీఐపీ గెస్ట్ ఆవరణలో జరిగిన వేడుకలో ఆయన మాట్లాడారు. ఎన్టీపీసీలో కొనసాగుతున్న ఇం డియన్ కాఫీహౌస్(ఐసీహెచ్) బృందం చేపడుతున్న పరిశుభ్రమైన బోజన పంపిణీని అంకిత భావంతో అందిస్తున్నట్లు సేవలు భేష్‌గా ఉన్నాయని ఐసీహెచ్ సిబ్బందిని కొనియాడారు. ఇక్కడ ఎన్టీపీసీ హెచ్ఆర్ అధికారులు ప్రవీణ్‌చౌదరి, జితేందర్‌కుమార్, ఆదేశ్‌కుమార్ పాండే, సిబ్బంది ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పెద్దపల్లి, జూన్7: పెద్దపల్లి గుండంకట్ట 33/11 కేవీ సబ్ స్టేషన్ అమర్ నగర్ ఫీడర్‌లో విద్యుత్ తీగల మరమ్మతు కారణంగా ఆదివారం ఉదయం 7 –9గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ జగదీశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## అడ్మిషన్స్ మెరిట్ ప్రకారం నిర్వహించాలి

యైటింక్లయిన్‌కాలనీ, జూన్ 07 : సింగరేణి పాఠశాలలో సీబీఎస్ఈ సిలబస్ ప్రవేశపెడుతున్న దృష్ట్యా ఏలాంటి పైరవీలు లేకుండా మెరిట్ ప్రకారం తీసుకోవాలని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి జీగురు రవీందర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఎల్. ప్రకాష్, బీ.శ్యాంసన్‌లు సింగరేణి పాఠశాల హెచ్ఎంని కోరారు. శనివారం గుర్తింపు సంఘం నాయకులు పాఠశాలను సందర్శించి హెచ్ఎం సుందర్‌రావుని కలిసి మాట్లాడారు. సీబీఎస్ఈ సిలబస్‌లో నర్సరీ నుండి 9వ తరగతి వరకు 408 ఖాళీలు రావడం జరిగిందని, కొత్తగా వచ్చిన అడ్మిషన్ ఖాళీలలో వంద శాతం సింగరేణి ఉద్యోగుల పిల్లలను తీసుకోవాలని సూచించారు. కొత్తగా వచ్చిన ఖాళీలలో ఏ విధమైన రాజకీయ జోక్యంకు, రికమండేషన్లకు తావు లేకుండా తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలోని వివిధ కంపెనీలలో గల సీబీఎస్ఈ పాఠశాలలో పిల్లలను తీసుకునే విధంగా ఆర్ఓఆర్ పద్దతిని కాకుండా మెరిట్ పిల్లలకు అవకాశం కల్పించాలని కోరారు. హెచ్ఎంని కలిసిన వారిలో కే. రాజరత్నం, అన్నారావు, గంధం సాంబశివారావు తదితరులు ఉన్నారు.

## రామగుండం ముసాయిదాపై మల్లగుల్లాలు

- డ్రాఫ్ట్ నోటిఫికేషన్‌కు రెండు రోజుల ముందు...
- టౌన్ ప్లానింగ్ అధికారితో ఓ పార్టీ నేత మంతనాలు..!
- స్కిట్ తయారు చేసింది అక్కడేనా..?

కోల్‌సిటీ, జూన్ 7: రామగుండం నగర పాలక సంస్థ డివిజన్ల పునర్విభజనకు సంబంధించి వెలువడిన ముసాయిదా (డ్రాఫ్ట్ నోటిఫికేషన్)పై తాజాగా మరో ప్రచారం తెరపైకి వచ్చింది. డ్రాఫ్ట్ నోటిఫికేషన్ అశాస్త్రీయ పద్ధతిలో జరగడంతోనే పెద్ద ఎత్తున ఓట్లు గల్లంతైనట్లు నిన్నటివరకు ఆరోపణలు వెల్లువెత్తాయి. కానీ తాజాగా మరో ప్రచారం దుమారం రేపుతోంది. ముసాయిదా వెలువడటానికి రెండు రోజుల ముందే టౌన్ ప్లానింగ్ విభాగంలోని ఓ అధికారి రామగుండం ఎన్టీపీసీలోని ఓ ప్రముఖ హోటల్‌లో ఓ రాజకీయ పార్టీ నేత మంతనాలు సాగించినట్లు ఆ పార్టీ వర్గాలే బాహాటంగా మాట్లాడుకోవడం చర్చనీయాంశమైంది. ఇంతకీ ఆ హోటల్‌లో సదరు మాజీ ప్రజాప్రతినిధితో ఆ టౌన్ ప్లానింగ్ అధికారి ఎందుకు చర్చలు జరపాల్సి వచ్చింది? ఒకవేళ డ్రాఫ్ట్ నోటిఫికేషన్ తమకు అనుకూలంగా తయారు చేయాలని చెప్పారా అనే ప్రచారం వినిపిస్తున్నది. కాగా, ముసాయిదా వెలువడిన రోజునే నమస్తే తెలంగాణ దినపత్రికలో 'ఒక్కరోజులోనే ఏలా సాధ్యమైంది..' శీర్షికన ప్రత్యేక కథనం ప్రచురితమైంది. దీనితో నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఏసీ) జే అరుణ శ్రీ స్పందించి వెంటనే వార్డు ఆఫీసర్లతో అత్యవసర సమావేశమయ్యారు. మరుసటి రోజు నుంచి క్షేత్ర స్థాయిలో భౌగోళిక హద్దులను పరిగణనలోకి తీసుకొని ఇంటింటికి వెళ్లి శాస్త్రీయంగా సర్వే చేయాలని ఆదేశించారు. కానీ, ఇప్పటివరకు ఏ ఒక్క డివిజన్‌లో కూడా ఇంటింటా సర్వే చేయడం లేదు. సదరు రాజకీయ నాయకుడు తయారు చేసిన స్కిట్ ఆధారంగానే ఈ ముసాయిదా తయారు చేశారా? అని పలువురు బాహాటంగా చర్చించుకుంటున్నారు. టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాలు సదరు రాజకీయ నాయకుడు చెప్పిన విధంగానే నడుచుకుంటున్నట్లు ఇప్పటికే బోలెడన్నీ ఆరోపణలు, ఫిర్యాదులు ఉన్నాయి. కాగా, డ్రాఫ్ట్ నోటిఫికేషన్ పూర్తిగా రాజకీయ నాయకుల కోసమే తయారు చేశారనీ, ప్రధానంగా దళితుల ఓటర్లనే గల్లంతు చేశారనీ, సరిహద్దు, భౌగోళిక అంశాలు పరిగణలోకి తీసుకోకుండా ఒక గదిలో కూర్చొని తయారు చేశారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఇదివరకే కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తాజా ఆరోపణలో ఎంత వరకు వాస్తవం ఉందనేది నివృత్తి కావల్సి ఉంది.

## రోస్టర్ పరిశీలన కమిటీ సమీక్ష సమావేశం

గోదావరిఖని, జూన్ 7: సింగరేణి ఆర్జీ–1 జీఎం కార్యాలయ సమావేశ హాల్‌లో శని వారం ఎస్టీ రోస్టర్ పరిశీలన కమిటీ సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఎస్టీల రోస్టర్ రికార్డుల రిజర్వేషన్‌ల అమలు అనే అంశంపై జరిగిన సమావేశం లో ఎస్సీ చీఫ్ లైజన్ అధికారి దుర్గం రాంచందర్, సింగ రేణి కార్పొరేట్ ఎస్సీ సంఘం అధ్యక్షుడు డాక్టర్ రాజేశ్వర్‌రావు, ప్రధానకార్యదర్శి అంతోటి నాగేశ్వర్‌లు పాల్గొని డాక్టర్ బీఆర్ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి అనంతరం వారు మాట్లాడారు. ఎస్సీ ఉద్యో గులకు కేటాయించిన రిజర్వేషన్ విధానం, ప్రమోషన్‌లకు సంబంధిం చి సూచ నలు చేశారు. ఎస్సీ బ్యాక్ లాగ్ పోస్టు లను పూర్తి నిబంధ నలతో ఎస్సీలకే కేటాయించాలని, ఏరియా లెవెల్‌లో గనులలో ఖాళీగా ఉన్న పోస్టులకు పరీక్షలు నిర్వహించి భర్తీ చేయాల న్నారు. అనంతరం రోస్టర్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఇక్కడ ఎస్సీ ఉపాధ్య క్షుడు ఎంవీ రావు, ఆర్జీ–1 ఏరియా పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పీవో శ్రావణ్ కుమార్, హన్మం తరావు, ఎస్సీ డిప్యూటీ జన రల్ సెక్రటరీ కనుకుంట్ల తిరుపతి, లైజన్ ఆఫీసర్ దొంత వెంక టేశ్వర్లు, ఆరెపల్లి హరీశ్, ఈర్ల రాజేశ్, చొప్ప దండి ప్రభాకర్, మేదరి కుమా ర్, మహంకాళి తిరుపతి, రామగిరి వెంక టస్వామి, శివసాయి. తిరుపతి, గడ్డం శంకర్, పెగడపల్లి సుభాశ్ ఉన్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్



పెద్దపల్లి కమాన్ : నమాజ్ చేస్తున్న ముస్లింలు

కోల్‌సిటీ, జూన్ 7: త్యాగానికి, మత సామరస్యతకు ప్రతీక బక్రీద్ అని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. శనివారం బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం గోదావరిఖని శారదానగర్, ఫోరింక్లయిన్ ఈద్గాల వద్ద జరిగిన వేడుకలకు ఆయన పాల్గొని ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈద్గాలు, కబరస్తాన్‌ల అభివృద్ధికి సింగరేణి సంస్థ నుంచి రూ.95 లక్షలు, ప్రభుత్వం నుంచి రూ.4.11 కోట్ల నిధులు విడుదల చేయించానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈద్–ఉల్–అదా వేడుకలు పారిశ్రామిక ప్రాంతంలో ముస్లింలు భక్తి ప్రపత్తులతో జరుపుకున్నారు. ఉదయాన్నే కొత్త దుస్తులు ధరించి ఈద్గాలు, మసీదుల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

పెద్దపల్లి కమాన్, జూన్ 7 : మత సామర్యానికి ప్రతీక బక్రీద్ పండుగ, మహ్మద్ ప్రవక్త బోధించిన సమైక్యతా భావాన్ని అనుసరించాలని ముస్లిం మత పెద్దలు పేర్కొన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం పెద్దపల్లి మున్సిపల్ పరిధి చందపల్లి ఈద్గా వద్ద ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో ప్రార్థనల్లో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా ముస్లింలు కుర్బాని పేదలకు, బంధు మిత్రువులకు పంచి ఆత్మీయతను పంచుకున్నారు. ఈద్గా వద్ద పలువురు ప్రజా ప్రతినిధులు ముస్లింలను కలిసి ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పెద్దపల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పెద్దపల్లి కమాన్, జూన్ 7 : బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని శనివారం పెద్దపల్లి మున్సిపల్ పరిధి చందపల్లి ఈద్గా వద్ద ముస్లింలు పెద్ద సంఖ్యలో ప్రార్థనల్లో పాల్గొన్నారు. పండుగ సందర ్భం గా ముస్లింలు కుర్బాని పేదలకు, బంధు మిత్రువులకు పంచి ఆత్మీయతను పంచుకున్నారు. ఈద్గా వద్ద పలువురు ప్రజా ప్రతినిధులు ముస్లింలను కలిసి ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పెద్దపల్లి పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ధర్మారం ,జూన్ 7: మండలంలోని దర్గాల్లో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మత గురువు పండుగ ప్రత్యేకత గురించి వివరించారు. అనంతరం ఒకరికొకరు ఆ లింగనం తీసుకొని బక్రీద్ విషెస్ తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు ఎండి బాబా, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు సహకరించాలి

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 7: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని రామగుండం ట్రాఫిక్ ఏసీపీ సీహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఇటీవల ట్రాఫిక్ ఏసీపీగా నూతన బాధ్యతలు స్వీకరించిన ఆయన శనివారం కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. కమిషనరేట్ పరిధిలోని రోడ్లపై, నగరంలోని ప్రధాన వీధుల్లో వాహనదారులు తమ వాహనాలను నిలిపి ట్రాఫిక్ అంతరాయంతో రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నట్లు తెలిపారు. స్థానికంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంతో నిత్యం రాజీవ్ రహదారిపై భారీగా వాహనాల రాకపోకలు ఉంటాయన్నారు. వాహనాల రద్దీ దృష్ట్య వాహన యాజమానులు, డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలను నడుపాలన్నారు. కమిషనరేట్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన , హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించకున్న జరిమానాలు తప్పవన్నారు. తల్లిదండ్రులు తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతీ వాహనదారుడు బీమా, డ్రైవింగ్ లైసెన్స్, ఇతర వాహన దృవీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

CHANGE OF NAME

★I, PALSANI SRUJANA, D/o. NALLA SUDHAKAR REDDY, H.No. 3-85, LASMANNAPALLY, VENNAMPALLI, SAIDAPUR, KARIMNAGAR, HAVE CHANGED MY NAME AS "NALLA SRUJANA" D/o. NALLA SUDHAKAR REDDY. FOR ALL PURPOSE.
NTK-000

FINANCE

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

FOR LEASE

★Available 2 Plots for Lease, 1000 Sq.yards each side by side East & West Facing at Garden Retreat - Mulugu 0.5 Km from Rajiv Rahadhari /Manchirial Highway for Godowns. Interested Contact: 9849014717.
NT-342982

CHANGE OF NAME

★I, LINGALA MANEMMA, W/o. Ramaiah, R/o. H.No. 5-2, Narayanapur (V), Yellareddypet (M), Rajanna Sircilla Dist., T.G. My Name was wrongly mentioned as MANAVVA SININGU in my Pension Scheme. My Original Name as LINGALA MANEMMA, W/o. Ramaiah is true & correct as per my Aadhar Card, PAN Card & Bank Pass Book, have Changed My Name as LINGALA MANEMMA, W/o. Ramaiah.
NT-Venkat

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189